


# రాజాం శిష్టకరణం

సమాచార పత్రిక

రాజాం, 2021 మే 10, సోమవారం, సంపుటి 1 - సంచిక 12 - పేజీలు 4. వెల: ఉచితం ఎడిటర్ : ఉరిటి శశిభూషణ్




# సంఘానికి సలామ్

## పథకాల అమలుపై రాష్ట్ర వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న అభినందనలు

## రాజాం శిష్టకరణ సంఘాన్ని కొనియాడుతున్న అభిమానులు

రాజాం : రాజాం శిష్టకరణ సంఘానికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సంఘం ద్వారా చేపడుతున్న సంక్షేమ పథకాలను తెలుసుకొని రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు రాజం సంఘానికి సలామ్ చేస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న శిష్టకరణాలను ఆదుకునే పథకాలు పై ఆరా తీస్తున్నారు. ఆ పథకాలు ఏవిధంగా అమలు చేస్తున్నారు , అందుకు అయ్యే నిధులు ఏవిధంగా సమకూర్చుతున్నారనే విషయాలు స్వయంగా ఫోన్ చేసి తెలుసుకుంటున్నారు. రాజాం శిష్టకరణ సంఘం అమలు చేస్తున్న పథకాలను తమ సంఘంద్వారా కూడా అమలు చేసి తమ ప్రాంత శిష్టకరణాలకు ఆదుకునేందుకు ఉపక్రమిస్తున్నారు. వినూత్న రీతిలో అమలు చేస్తున్న పథకాలను తెలుసుకొని రాజాం సంఘ క్యావర్గ సభ్యులకు, శాస్వత సభ్యులకు, సాధారణ సభ్యులకు రాష్ట్రంలో వివిధ శిష్టకరణ సంఘాల కార్యవర్గాల సభ్యులు అభినందిస్తున్నారు. రాజాం సంఘానికి అనతి కాలంలోనే ఇంతటి పేరు రావడానికి అను నిత్యం కృషిచేస్తున్న సంఘ శాస్విత కన్వీనర్ శ్రీ పక్కి అప్పలదాస్ గారు, ఉపాధ్యక్షులు, అమృతకలశం కన్వీనర్ శ్రీ పక్కి నాగేంద్రరావు గారు, గౌరవ అధ్యక్షులు శ్రీ బలివాడ వెంకట సూర్యనారాయణ గారు , శ్రీ కొర్లాం సత్యారావు గారు , శ్రీ డి.ఆర్. కిషోర్ గార్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అదే విధంగా సహాయ కారులుగా సంఘ అధ్యక్షులు శ్రీ ఉరిటి శశిభూషణరావు గారు, సంఘ కార్యదర్శి శ్రీ లోచర్ల గణపతి గారు, సంఘ సహాయ కార్యదర్శి శ్రీ వాడాడ రాజశేఖర్ గారు, శ్రీ డి.జి. ప్రసాద్ గారు, శ్రీ బలివాడ చంద్రమౌళి (బలివాడ శ్రీను) గారు, శ్రీ ఆర్‌సిహెచ్ జయదేవ్ గారు, శ్రీ కరకవలస కొండల రావు గారు, శ్రీ అల్లెన సత్యారావు గారు, శ్రీ పక్కి ప్రహ్లాదరావు గారు , పి.ఆర్.ఒ. శ్రీ అనంతపట్నాయకుని శ్రీను గారు, ఉపాధ్యక్షులు శ్రీ ఉరిటి జగదీశ్వరరావు గారు, శ్రీ కల్లేపల్లి శ్రీనివాసరావు గారు, యువజన విభాగ అధ్యక్షులు శ్రీ వప్పంగి నాగేంద్ర గారు, కార్యదర్శి పక్కి రమేష్ పట్నాయక్ గారు, కుప్పిలి రమేష్ గారు, కె. మధుసూధనరావు గారు, యు. రాజేష్ గారు , మహిళా విభాగ అధ్యక్షులు శ్రీమతి పక్కి హేమలత గారి సహకారంతో సంఘంద్వారా పథకాలు అమలు చేస్తున్నారు.

RAJAM SISTA KARANAM

### రాజాం సంఘం ద్వారా అమలు చేస్తున్న పథకాలు

1) అమృతకలశం : ఆర్థికంగా వెనుకబడిన వారికి ప్రతీ నెలా బియ్యం తో పాటు నిత్యవరస సరకులు అందించే పథకం.

2) ఆడపడుచు పెళ్లి కానుక : ఆర్థికంగా వెనుకబడిన కుటుంబంలో ఆడపిల్లలకు పెళ్లి చేసే సమయంలో వారి వివాహానికి ఆర్థిక సాయం అందించే పథకం.

3) సరస్వతీ నమస్తుభ్యం : ఆర్థికంగా వెనుకబడిన కుటుంబంలో చవుకుంటున్న పిల్లలకు వారి విద్యాభివృద్ధికి ఆర్థికంగా చేయూత పథకం.

4) ఆరోగ్యమస్తు : ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లో ఆరోగ్య సమస్య ఎదురైతే వారికి ఆర్థికంగా చేయూత పథకం.

5) సంక్రాంతి కానుక : సంక్రాంతి సమయంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల ఆడపడుచులకు చీరలు బహూకరణ పథకం.

6) నారాయణ సేవ : ఆర్థికంగా వెనుకబడిన కుటుంబంలో ఎవరైనా మరణిస్తే అంత్య క్రియలకు , ఖర్మ కాండలకు ఆర్థిక సాయం అందించే పథకం.

### ప్రతిపాదనలో ఉన్న పథకాలు :

1) సొసైటీ ఏర్పాటు
2) ఇళ్లులేని కుటుంబాలకు ఇళ్ల మంజూరు
3) వృర్ధాశ్రమం ఏర్పాటు.
4) అవసరమైనవారికి రూ. 10 లక్షలవరకు పిఎంజెవై కింద రుణాలు మంజూరు.

# సాయానికి సిద్ధమైన శ్రీను

## హెల్ప్ టీమ్ సాహసం

రాజాం : కరోనా వ్యాధి సోకిన కుటుంబాలకు రాజాం శిష్టకరణ సంఘం మరో కొత్త పథకాన్ని అమలు చేసింది. కరోనా వ్యాధి సోకిన కుటుంబీకులకు వారికి అవసరమైన సరకులు అందించేందుకు 'హెల్ప్‌టీమ్' ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. రోగబారిన పడిన కుటుంబాలకు వారికి అవసరమైన కూరగాయలు, ఇతర నిత్యవసర సరకులు అందించేందుకు పి.ఆర్.ఒ. అనంతపట్నయకుని శ్రీనువాస్ (ఎ.పి.శ్రీను) సిద్ధమయ్యారు. శనివారం నుంచి ప్రారంభించిన ఈ పథకం రాజాంలో ఉన్న కుటుంబాలకు నిత్యవసర సరకులు సరఫరా చేస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారి కుటుంబాలకు సంఘం సహాయం చేసే ఈ పథకానికి విరివిగా దాతలు కూడా తమ సహాయాన్ని ఇప్పటికే అందించారు. వీరు ఇచ్చిన సాయంతో అవసరమైనవారికి కోడిగుడ్లు, కాయగూరలు, ఇతర సామగ్రిని అందిస్తున్నారు. ఈ పథకం అమలు చేయడంతో ఆరోగ్య సమస్యలతో కొట్టి మిట్టాడుతున్న వారికి ఎంతగానో సహాయపడుతోందని లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సహాయం ఎవరికైనా అవసరం ఉంటే సంఘానికి తెలపాలని సంఘ నాయకులు కోరుతున్నారు. ఇందుకు ఆర్థికంగా చేయూత అందించేందుకు శేషగిరి రావు గారు రూ. 6 వేలు తో పాటు తన కారును కూడా అందించేందుకు ముందుకు వచ్చారు. ఇదే విధంగా ఎల్ఐసి శ్రీనివాస్ గారు రూ. 2 వేలు, విశాఖపట్నంలో నివాసం ఉంటున్న వాండ్రంగి శ్రీనివాస్ చక్రవర్తిగారు రూ. వెయ్యి అందించారు. అలాగే శ్రీమతి భువనేశ్వరి దేవిగారు రూ. మూడు వేలు , శ్రీ పక్కి శ్రీనివాసరావు గారు రూ. 3వేలు, యునెటెడ్ ఇన్సూరెన్స్ మేనేజర్ శ్రీబలివాడ శ్రీనివాస్ రూ. వెయ్యి అందించారు. రోగ బారిన పడి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు దాతలు అందించిన డబ్బులతో నిత్యవసర వస్తువులు, కూరగాయలు, మందులు అందించడం ప్రారంభించారు. కాగా ఆర్థిక స్థోమత ఉండి సరకులు తెచ్చుకోలేనివారికి కూడా ఈ టీమ్ సహాయపడనుంది. వారు డబ్బులు చెల్లిస్తే వారికి ఏమికావాలనేది వెనువెంటనే అందించే విధంగా ఈ టీమ్ వ్యవహరించనుంది. ఈ టీమ్‌ద్వారా సహాయం కావాలనుకునేవారు సంఘ ఉపాధ్యక్షులు, అమృతకలశం కన్వీనర్ శ్రీ పక్కి నాగేంద్రరావు గారి నెంబర్ 6281298741 ను గాని, సంఘ కార్యదర్శి శ్రీ లోచర్ల గణపతి నెంబర్ 9533278082 ను గాని సంప్రదించగలరు.



కరోనా వ్యాధిబారిన కుటుంబాలకు నిత్యవసర సరకులు అందిస్తున్న ఎ.పి.శ్రీను